


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 27 సెప్టెంబర్ 2025 పేజీలు 05


### వీరనారి చాకలి ఐలమ్మ జీవితం

## స్ఫూర్తిదాయకం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :




తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పురుషోత్తమ నాయక్,రజక సంఘాల నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ చేరికతో అణగారిన వర్గాల అభ్యున్నతి, భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చిందని, వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిపిందని, బడుగు, బలహీన వర్గాల కోసం, దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు, రజాకార్ల అఘాయిత్యాలకు, ఆగడాలకు ఎదురు నిలిచిందని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం, రజక వృత్తిదారుల సంఘం ప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 130 వ జయంతి

ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్

తెలంగాణలో పౌరుషాన్ని, త్యాగాన్ని, పోరాటాన్ని, నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతిని జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఘనంగా నిర్వహించడం



జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు. ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని, భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ,పౌరుషం తెలంగాణ ఆస్తిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడి బలహీన వర్గాల ప్రజలకు ధైర్యాన్ని నింపిన వీరనారి అని గుర్తు చేశారు. సమాజంలో మహిళల ధైర్యసహసాలకు చాకలి ఐలమ్మ ఒక ప్రతీక అని వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీ పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, కమతం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపరింటెండెంట్లు సులోచన, సంజీవ్ కుమార్,సీసీ కొండరాజు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా రవాణా చేస్తున్న వాహనం స్వాధీనం

చింతలమానేపల్లి,సెప్టెంబర్26,సూర్య మేజర్ న్యూస్ :



మండలంలోని లంబాడిహెట్టి గ్రామము నుండి నాటు సారాయి రవాణా చేస్తున్నారనె సమాచారము మేరకు వాహన తనిఖీలు చేసి 10 లీటర్ల నాటుసారాయిని,ఒక ద్విచక్ర వాహనముని,మొబైల్ ఫోన్‌ని స్వాదినపరుచుకొని లంబాడిహెట్టి గ్రామానికి చెంధీన జర్పుల అమర్ సింగ్ పై కేసు నమోదు చేసి, (5) ఐదుగురు పాత నేరస్తులను చింతలమానేపల్లి తహాశీల్దార్ వెంకటేశ్వర్ రావు ముందు బైండోవర్ చేసినట్టు కాగజ్నగర్ ఎక్సైజ్ సిఐ వి రవి తెలిపారు. ఈ దాడులలో ఎస్సైలు పి.లోభానంద్, ఐ.సురేష్ సిబ్బంది పాల్గొన్నట్టు తేలిపారు.

### చాకలి ఐలమ్మ ఆశయాలతో జిల్లా అభివృద్ధికి

## కృషి చేద్దాం - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలతో జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం, సామాజిక చైతన్యం కోసం, బహుజనుల హక్కుల కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని జిల్లా అభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దామని తెలిపారు. రజక సామాజిక వర్గం లోని పిల్లలను ఉన్నతంగా ముందుకు తీసుకువెళ్లే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, ఉన్నత చదువుల కోసం ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలలో నిలవాలని, సమాజానికి తమ వంతు సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, జిల్లా రజక సంఘం అధ్యక్షులు కడతల మల్లయ్య, ప్రతినిధులు రవీందర్, భూమయ్య, సతీష్, మధుకర్, శంకర్, మారుతి, సరస్వతి, వెనుకబడిన తరగతుల కుల సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిది

### - జిల్లా స్థానిక అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :



చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని జిల్లా స్థానిక అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని గుర్తు చేశారు. నాటి కాలంలోనే దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణా పోరాటాల చరిత్రలో ఒక గొప్ప అధ్యయనాన్ని లిఖించిందని తెలిపారు. వెట్టి చాకిరి నిర్మూలనకు పాటుపడిన గొప్ప మహిళ అని వివరించారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని అకాంక్షించారు. చాకలి ఐలమ్మ లాంటి వీర వనితల చరిత్రను నేటి తరం ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు,రజక సంఘం అధ్యక్షులు సట్ల నర్సయ్య, శంకర్, సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటి మట్టాన్ని

## ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల,సెప్టెంబర్26,సూర్య మేజర్ న్యూస్ :

జిల్లాలో కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతున్నందున అధికారులు నీటి మట్టం స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నీటిమట్టం స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతున్న నేపథ్యంలో అధికారులు



అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులను సమీక్షించాలని తెలిపారు. ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటిమట్టంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజారక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

శనివారం 27 సెప్టెంబర్ 2025

# బతుకమ్మ ఆడే ప్రదేశాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేసిన ఎమ్మెల్యే

**కాగజ్నగర్, సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**
కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు క్రికెట్ గ్రౌండ్లో తేదీ:29-09-2025(సోమవారం) సాయంత్రం జరిగే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను హిందూ ఉత్సవ సమితి సభ్యులు మరియు మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని మహిళలు



తొమ్మిది రోజులు ఉపవాసాలు ఉండి భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ వేడుకలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పట్టణానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఈ వేడుకలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేల్పుల రాజేందర్, డీఈ రమాదేవి, భాజపా, బజరంగ్దళ్ కార్యకర్తలు, పేపర్ మిల్లు అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సోన్, సెప్టెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్:**
నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.



మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన నాంపల్లి రితిష్, కండెల నర్సారెడ్డి అనేవారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు మాట్లాడుతూ పేదవారికి అండగా ఉండే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని, అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, నాయకులు రాజ నరసింహారెడ్డి, మేకప్ ప్రేమ్, ప్రసాద్, మొయినుద్దీన్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జల సంరక్షణలో మంచిర్యాల జిల్లా కేంద్ర అవార్డుకు ఎంపికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ని సన్మానించిన - టీజీజేఏసీ చైర్మన్

**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్:**
జల సంరక్షణలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన జాతీయ జల్ సంచయ్, జల్ భాగిదరీ అవార్డు కు దక్షిణ భారత దేశం నుండి మంచిర్యాల జిల్లా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,దీనికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ని టీజీజేఏసీ తరఫున అభినందిస్తూ శుక్రవారం వారికి పూల మొక్క బహుకరించి శాలువా తో సన్మానించినట్లు చైర్మన్ గడియారం శ్రీహరి తెలిపారు. ఆదివారం టీజీజేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీఓ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్ ఆధ్వర్యంలో జరగబోయే మంచిర్యాల పట్టణ యూనిట్ టీఎన్జీవోస్ యూనియన్ భవనం శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని జిల్లా కలెక్టర్ ఆహ్వానించినట్టు తెలిపారు. సాయంత్రం



5.00 టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే బతుకమ్మ పండుగ సంబరాలకు కలెక్టర్ సతీసమేతంగా తప్పకుండా హాజరు కావాలని ఆహ్వానించినట్లు శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు, కేంద్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జాడి రామ్ కుమార్, తంగళ్లపల్లి తిరుపతి, రాజేందర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నాగుల గోపాల్, అజయ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి సునీత కార్యవర్గ సభ్యులు విజయ, అశోక్, గంగారం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొందిడి గ్రామంలో రామారావు మహారాజ్ విగ్ర ప్రతిష్టాపనలో పాల్గొన్న ఆడే గజేందర్ దంపతులు

**నేరడిగొండ సెప్టెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని సొంత గ్రామం బొందిడిలో రామారావు మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ దంపతులు సతీష్ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం నుండి శనివారం వరకు మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అలాగే తొమ్మిది రోజులపాటు దుర్గాదేవి నవరాత్రుల తో పాటు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు , నిత్యం అన్నదాన జరుగుతాయని తెలిపారు. గ్రామంలో మూడు రోజులు చండీయాగములో సతీసమేతంగా పాల్గొంటారు. ఈ కార్యక్రమాలలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## ఈ నెల 28 న పటేల్స్ ఆత్మీయ సదస్సు

**నస్పూర్, సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**
నస్పూర్ కాలనీలో శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్లో పటేల్స్ ఆత్మీయ సదస్సు, (పరిచయ కార్యక్రమం) నిర్వహించడం జరుగుతుందని పటేల్ ఎంటర్ప్రెన్యూర్స్ నెట్వర్క్(పి ఇ ఎన్) ఆర్గనైజేషన్ కన్వీనర్ భరత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పటేల్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్వర్క్ ఆధ్వర్యంలో, మున్నూరు కాపుల ఐఖ్యతకు, సామాజిక అభివృద్ధి కోసం, కాపులకు, యవతకు విధ్యా, వైద్యం, వ్యాపారాల్లో ప్రోత్సహించడానికి అవకాశాలను అందుబాటులోకి తేవడానికి కృషి చేయడం జరుగతుందని పేర్కొన్నారు. రాజకీయాలకు ఆతీతంగా పెన్ సంస్థ కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపుల అభ్యున్నతికి, ప్రోత్సాహానికి ఈ సదస్సు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. పెన్ ఆర్గనైజేషన్ కాపులను ఒక వేధికపైకి తీసుకచ్చి అన్ని రంగాల్లో ముందుకు తీసుకెల్లి మన సామాజిక వర్గాన్ని భలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని అన్నారు. 28న నస్పూర్ కాలనీ శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేస్తున్న మున్నూరు కాపుల ఆత్మీయ సదస్సు(అలాయ్ బలాయ్) కార్యక్రమానికి, కులస్తులు అందరు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## గర్భిణులు సమయానుసారంగా పరీక్షలు నిర్వహించుకోవాలి

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:**
సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా గర్భిణులు సమయానుసారంగా పరీక్షలు నిర్వహించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోని ప్రసవం



చేయించుకోవాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. శుక్రవారం ఉట్నూర్ పరిధిలోని ఇంద్రవెల్లి మండలం మార్కాగూడ గ్రామంలో గర్భిణులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గర్భిణులు సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించుకొని మందులు, పౌష్టిక ఆహారం సకాలంలో తీసుకోవాలని తెలిపారు.. ప్రతి నెల పరీక్ష చేయించుకోవాలని, సమయానికి ఐరన్ మాత్రలు, ఐరన్ శుక్రోచ్ ఇంజక్షన్లు తీసుకోవాలని, రక్తహీనత సమస్య ఉన్నవారు ప్రతి నెల రక్త పరీక్ష చేయించుకుని హిమోగ్లోబిన్ స్థాయిని పరిశీలించుకోవాలని, రాగి జావా, లడ్డు, ఆకుకూరలు, పాలు, గ్రుడ్లు, ఇతర పోషకాలు లభించే ఆహారం తీసుకోవాలని తెలిపారు. గిరిజనులు కిశోర బాలికలకు పౌష్టికరమైన ఆహారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు విద్యాధికారి డా. మనోహర్, ఉప వైద్యాధికారి డా. సాధన, వైద్యులు డా. వసంతరావు, డా. పూజిత, హెచ్. ఈ. ఓ. నాందేవ్, హెల్త్ సూపర్ వైజర్ పవర్ సురేష్, సిరీస్ కుమార్, స్టాఫ్ నర్సులు, టెక్నీషియన్, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

**వాంకిడి సెప్టెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ ప్రజావేధిక నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులపై సామాజిక తనిఖీ బృంధం సబ్యులు ఈ నెల 16వ తేది నుంచి 26వ తేదీ వరకు గ్రామ పంచాయతీల వారిగా సేకరించిన వివరాలను శుక్రవారం ప్రజా వేధికలో వెల్లడించారు. జిల్లా విజిలెన్స్ అధికారి ఆంజనేయులు, హ్యూమన్ రిసోర్స్ మేనేజర్ చంద్రశేఖర్లు ప్రిసైడింగ్ అధికారులుగా వ్యవహారించి నివేధికలను పరిశీలించారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో 474 ఉపాధి హామీ పనులకు రూ.6,91,53,228, పంచాయతీ రాజ్లో 73 పనులకు రూ.2,88,76,805 ఖర్చు అయినట్లు అధికారులు తెలిపారు. సామాజిక తనిఖీలో మస్టర్లలో సంతకాలు తేడాగా ఉండటం, పని ప్రదేశాలకు సంబంధించిన ఫోటోలు అందుబాటులో లేకపోవడం, ఎంబీలలో నమోదు చేసిన కొలతలు సరితూగకపోవడం, పలు మస్టర్లలో అధికారులు సంతకాలు లేకపోవడం, ఒకే కుటుంబంలో రెండు జాబ్కార్డులు ఉండటం. ఒకే కుటుంబానికి 100 రోజుల కంటే ఎక్కువ పని దినాలు కల్పించడం వంటి అవకతవకలను తనిఖీ బృందం గుర్తించినట్లు నివేదికల ద్వారా వెల్లడించారు. ఈ మేరకు అధికారులు అన్నీ గ్రామ పంచాయతీలకు 5 5.1.68,784 . 5. 50,550 . 5.1.79.499 వినయోగంపై వివరణ ఇవ్వాల్సిందిగా సోకాజ్ నోటీసులు జారీ చేశారు.

## అనర్హులను తొలగించిన తర్వాతే పట్టాలు ఇవ్వాలి

### -ఎం.సి.పి.ఐ. యు. జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్:**
అనర్హులను తొలగించి, నిరుపేదలైన అర్హులకు డబుల్ బెడ్ రూములు పంపిణీ చేసిన తర్వాతే పట్టాలు ఇవ్వాలని ఎం.సి.పి.ఐ.యు. జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్ అన్నారు. ఇండ్లు, ఆస్తులు ఉన్నవారు చాలామంది డబుల్ బెడ్ రూమ్ లలో ఉన్నారని, పగడ్బందీ సర్వే ద్వారా వారిని తొలగించి, ఎటువంటి ఆధారం లేని నిజమైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లను పంపిణీ చేయాలని అన్నారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూం లలో ఉంటున్న పేదలను



ఎవరూ తొలగించలేరని, పేదలు భయపడవలసిన అవసరం లేదని, పేదలకు వామపక్ష పార్టీల అండదండలు ఉంటాయని అన్నారు. నిరుపేద ప్రజలకు ఇండ్లు ఇవ్వాలని నిరంతరం పోరాటం చేస్తామని, పోరాటానికి సంబంధించిన భవిష్యత్ కార్యక్రమాలను త్వరలోనే ప్రకటిస్తామని అన్నారు.

## పదవి విరమణ పొందిన అంగన్వాడి టీచర్ ఆయాలకు బెనిఫిట్స్ ఇవ్వండి

### -దసరా సెలవులు ఇచ్చిన మంత్రి సీతక్కకు ధన్యవాదాలు

**నేరడిగొండ సెప్టెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్ ఆయాలకు దసరా సెలవులు మంజూరు చేసినందుకు మంత్రి సీతక్కకు ప్రభుత్వానికి అంగన్వాడి టీచర్లు ధన్యవాదాలు




తెలియజేశారు. అంగన్వాడి టీచర్ ఆయాల సమిష్టి కృషి వల్లే దసరా సెలవులు వచ్చాయని అన్నారు. అంగన్వాడి టీచర్ ఆయాలు ఉద్యోగ విరమణ పొందిన వారికి చెందవలసిన బెనిఫిట్స్ ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. మంత్రి సీతక్క పదవి విరమణ పొందిన అంగన్వాడి టీచర్ ఆయాలకు దీపావళి కానుకగా బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ లీడర్ కి రాధ, కవిత అనిత సత్యవాణి, హేమలత సునంద రాజశ్రీ లక్ష్మి తదితరులు ఉన్నారు.

## విద్యుత్ భద్రత సురక్షితమైన పద్ధతులు

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన విద్యుత్ భద్రతను పెంపొందించడానికి సురక్షితమైన పని పద్ధతులను స్వీకరించడం అనే అంశంపై ప్రత్యేక వర్క్ షాప్ ను శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్




మైన్స్ సేఫ్టీ ఎలక్ట్రికల్ సౌత్ సెంట్రల్ జోన్ రాజ్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ సౌత్ జోన్ కోమల్ విచ్చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఎలక్ట్రికల్ సౌత్ సెంట్రల్ జోన్ ఎలక్ట్రికల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఎలక్ట్రికల్ ఇంజనీర్లు, ఎలక్ట్రికల్ సూపర్వైజర్లు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ల పాత్ర అతి ముఖ్యమైనదని, వీరు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎల్లవేళలా ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను తెలియజేస్తూ రక్షణతో పని చేయాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో సింగరేణి సంస్థలు ఎటువంటి ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నూతన పద్ధతిలో బొగ్గు ఉత్పత్తి చేస్తూ ప్రమాదరహిత సింగరేణిగా ఉండాలని సూచించారు. అలాగే ఈరోజు శ్రీరాంపూర్ ఉపరితల గని సబ్ స్టేషన్ సందర్శించి తీసుకుంటున్న రక్షణ చర్యలపై సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ టి రమణా రావు, ప్రాజెక్టు ఇంజనీర్లు రామకృష్ణా రావు, నాగరాజు, గనుల గ్రూప్ ఇంజనీర్లు సాంబశివరావు, శ్రీనివాస భట్టాచార్య, ఏ మోహన్ శ్రీరాంపూర్ ఏరియా ఎలక్ట్రికల్ ఇంజనీర్లు, సూపర్వైజర్లు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### మానవ సంబంధాల వారధి

# “యాత్రా దానం”

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

మానవ సంబంధాల వారధి - మానవత్వపు బహుమతి నినాదంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యాత్ర దానం కార్యక్రమం ద్వారా సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల డిపో మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, అసిస్టెంట్ ఇంజనీర్ సధాకర్ లతో కలిసి యాత్ర దానం కార్యక్రమం గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనాధ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు, మానసిక దివ్యాంగులు, ఆశ్రయం పొందుతున్న వారిని ఆహ్లాదకర ప్రాంతాలు, దేవాలయాలు, ఆధ్యాత్మిక ప్రదేశాలకు తీసుకు



వెళ్లేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రారంభించిన యాత్ర దానం కార్యక్రమం ద్వారా దాతలు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, ప్రముఖులు తమ సేవలు అందించవచ్చని తెలిపారు. జీవితంలో ప్రత్యేకమైన, ఆనందకరమైన రోజులను ఇతరులకు శాశ్వతంగా గుర్తుండే విధంగా పండుగలు, దైవదర్శనాలు, విహారయాత్రలు, వైజ్ఞానిక యాత్రలకు యాత్ర దానాన్ని చేసి ఆనందాన్ని పంచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### “శుభ్రమైన గాలి - ఆరోగ్యకరమైన ప్రజలు”

# నినాదంతో పర్యావరణ పరిరక్షణ

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని “శుభ్రమైన గాలి – ఆరోగ్యవంతమైన ప్రజలు” అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి




జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో కార్యక్రమం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక నినాదంతో పర్యావరణ రక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ కాలుష్యం మానవ ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతోందని, నియంత్రణ దిశగా చెట్లు నాటడం, తక్కువ దూరాలకు వాహనాల వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యల ద్వారా గాలి నాణ్యతను పెంపొందించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, విద్యార్థులు చిన్నతనం నుండే సమతుల్య వాతావరణాన్ని సృష్టించడంలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ విద్య అంబాసిడర్ -జాతీయ హరిత దళం జిల్లా సమన్వయకర్త కటకం మధుకర్, మెప్మా అధికారి మోతిరాం, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అమ్మవారికి కుంకుమార్చన పూజ

**కడెం, సెప్టెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండపం వద్ద



కుంకుమార్చన పూజ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన దైవ కార్యక్రమాన్ని నిర్వహించి, అమ్మవారి దయతో ప్రజలందరూ అస్టఐశ్వర్యాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు,యువకులు, నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్పూర్తిని కొనసాగించాలి

### -ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం, సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన తొలి భూ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరనారి అని కొనియాడారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు స్ఫూర్తిదాయకమైన చరిత్రను అందించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమాల్లో ఆమె పాత్ర గొప్పది అని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, ఆశయాలను ముందుకుతీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మండల బీజేపీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు నరేష్, ఇతర బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ప్రయాణీకులకు బహుమతులు. - డి. ఎం.పండరి.

**నిర్మల్ ప్రతినిధి సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్.**

దసరాపండగ సందర్బంగా లక్కీ డ్రా నిర్వహణ రూపాయలు 5.50 లక్షల విలువగల బహుమతులు గెలుచుకునే అవకాశం.దసరా పండగ నేపథ్యంలో సెమీ డిలక్స్,సూపర్ లగ్జరి,రాజధాని ఏ.సి.ప్రయాణించే ప్రయాణికుల కొరకు లక్కీ డ్రా నిర్వహించాలని ఆర్టీసీ నిర్ణయించింది.ఈ లక్కీ డ్రాలో రీజియన్ కు ముగ్గురి చొప్పున 33 మందికి రూపాయలు 5.50 లక్షల విలువ గల బహుమతులు సంస్థ అందచేయనున్నది. ఒక్కో రీజియన్‌కు ప్రథమ బహుమతి 25 వేల రూపాయలు ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు తృతీయ బహుమతి 10 వేల రూపాయలు అందచేస్తున్నట్లు డిపోమేనేజర్ కే. పండరి తెలిపారు.ఈ నెల 27 నుండి అక్టోబర్ 6 వరకు డిలక్స్, సెమీ డిలక్స్,సూపర్ లగ్జరి, లహరి నాన్ ఏ.సి.మరియు అన్నిరకాల ఏ.సి.బస్సులలో ప్రయాణించి మీరు దిగిన చోటే ప్రయాణ ప్రాంగణంలో డ్రా బాక్స్ ఉంటుంది, మీరు తీసుకున్న టికెట్ వెనకాల మీ పేరు, ఫోన్ నంబర్ వ్రాసి డ్రా బాక్స్ లో వేయండి.లక్కీ డ్రా అనంతరం అక్టోబర్ 8 వ తేదీన రీజియన్ కార్యాలయంలో రీజినల్ మేనేజర్ చేతుల మీదుగా ముగ్గురి చొప్పున విజేతలను ఎంపిక చేసి నగదు బహుమతులు అందచేసి, డ్రాలో గెలుపొందిన వారికి ఘనంగా సంస్థ సన్మానిస్తుంది.అని డిపోమేనేజర్ కే. పండరి తెలిపారు. ప్రయాణికులు ఈ సదావకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ వేగం పెంచండి

### - ఎంపీడీవో రమేష్.

**బోథ్,సెప్టెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో రమేష్



అన్నారు. శుక్రవారం ఆయన బోథ్ మండలంలోని పట్నాపూర్, కంటేగాం, నిగిని గ్రామాలను సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం దశలవారీగా ప్రతి సోమవారం నిధులను విడుదల చేస్తున్నందున లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించడం జరిగింది. తదుపరి దశ ఎంపికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు , పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి అర్హులైన వారిని మాత్రమే ఎంపిక చేయాలని సూచించడం జరిగింది. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు మిథున్, రవీందర్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.


## కాలేజీ లో పేరెంట్స్ సమావేశం

**ఇచ్చోడ, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఇచ్చోడాలో శుక్రవారం విద్యార్థుల తల్లి దండ్రులతో పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్య సమస్యలపై ,విద్యార్థుల ప్రగతి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంటర్ విద్యాధికారి గణేష్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు అధ్యాపకులు సత్యనారాయణ , ప్రభాకర్ అధ్యాపకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కౌట బి లో ఘనంగా సహస్రనామార్చన

**బోథ్, సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కౌఠ -బి గ్రామంలో భవాని యూత్ మండపం వద్ద శుక్రవారం ప్రముఖ వేద పండితులు (చిత్రకుంట్) కాశీ ద్వివేది శివమ్, వీర శైవ అయ్య వెండి సోమేశ్వర్‌ల ఆధ్వర్యంలో కుంకుమార్చన అత్యంత ఘనంగా జరిగింది.



వేయి సహస్రనామాలతో పాటు అష్టదశ పీఠ స్తోత్రాలు,ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రలు, అష్టకాలతో దాదాపు 3 గంటల పాటు అత్యంత ఘనంగా కాళీక దేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గాదేవికి కుంకుమ పూజ చేయడంతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## జాతీయ మానవ హక్కుల కమిటి మండల ఆద్యక్షుడిగా గిత్తే ప్రహ్లాద్

**ఇచ్చోడ సూర్య మేజర్ న్యూస్**




జాతీయ మానవ కమిటి మండల అధ్యక్షుడుగా గిత్తే ప్రహ్లాద్‌ను నియమించారు. జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి శుక్రవారం నియామక పత్రం అందచేశారు. ప్రహ్లాద్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో అధ్యక్షుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవలు అంద చేస్తున్నారు.

## జ్వరం కేసులు పెరుగుతున్న వేళ పరిశుభ్రతే రక్షణ కవచం

**సిరికొండ, సెప్టెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్**

వాతావరణ మార్పులతో గ్రామాలలో జ్వరం కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నర్సాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



ముందడుగు వేసింది. శుక్రవారం సిరికొండ మండల లోని జాకిర్‌గూడలో నిర్వహించిన వైద్య శిబిరంలో 25 మందిని పరీక్షించి, జ్వరం లక్షణాలు ఉన్నవారికి రక్తపరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పి మహేష్, గంగాధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పాటిస్తేనే వ్యాధులు దూరం అవుతాయని తెలిపారు. ప్రస్తుత కాలంలో దగ్గు, జలుబు, జ్వరం కేసులు అధికమవుతున్నాయని, చిన్న లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. గ్రామాలలో మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు జారుబాయి, సుశీల, ఆశావర్కర్లు దేవశీలా, జ్యోతి తదితరులు చురుకుగా పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

**భైంసా రూరల్,సెప్టెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గ్రామంలోని ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ చేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి కమల మాట్లాడుతూ గ్రామస్తులు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడిచెత్త,పొడిచెత్తల కొరకు చెత్తబుట్టిలను ఉపయోగించుకోవాలని సూచించారు.వీరితోపాటుగా పరిశుద్ధ కార్మికులు ఆడేళ్ళు,రవి ఉన్నారు.



సూర్య
www.suryaa.com


### అనాధ పిల్లలతో కలెక్టర్ సమావేశం

## ఆయుష్మాన్ కార్డుల పంపిణీ

### - పిల్లలతో సహపంక్తి భోజనం

### - ప్రతి మూడు నెలలకు సమావేశం

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్:**

కలెక్టరేట్ సమావేశ మందిరం లో శుక్రవారం అనాధ పిల్లలు, కోవిడ్ పిఎం కేర్ ఫర్ చిల్డ్రన్ లతో కలెక్టర్ రాజర్షి షా సమావేశమయ్యారు. విద్యా, ఆరోగ్యం, వారి సమస్యలు తదితర అంశాలపై పిల్లలతో చర్చించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసి, పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. జిల్లాలోని 202 మంది పిల్లలకు ఆరోగ్యశ్రీ, 8 మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు అందించామని తెలిపారు. వసతి లేని అనాధ పిల్లల సంరక్షకులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రతి మూడు నెలలకోసారి పిల్లలతో సమావేశమవుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రతీ ఒక్కరితో మాట్లాడించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్బీఎస్కే కాంపు ద్వారా పిల్లల రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, డీడబ్ల్యూఓ మిల్కా, డిసిపీఓ రాజేంద్రప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ప్లాట్లైనా ఇవ్వండి మహాప్రభో !

## డబుల్ బెడ్ రూమ్ రాని ప్రజల ఆవేదన

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్:**

తమకు డబుల్ బెడ్ రూములు ఇవ్వకున్న కనీసం ప్లాట్లు అయినా ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ లు రాని నిరుపేదలు ఆవేదనతో ప్రజాప్రతినిధులకు, అధికార యంత్రంగానికి మొరపెట్టుకుంటున్నారు. చాలీచాలని సంపాదనతో



రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో తాము కొట్టుమిట్టాడుతున్నామని, ఇంటి కిరాయులు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని, తమకు కనీసం ఖాళీ స్థలం ఇస్తే అందులో గుడిసెలు వేసుకుని ఉంటామని ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్నారు. భర్త లేని స్త్రీల పరిస్థితి మరి దారుణంగా ఉంది. బీడీలు చేస్తూ, కూలి పని చేస్తూ, అర్ధ ఆకలితో జీవిస్తూ, రూమ్ కిరాయిలు కడుతూ, చేసిన కష్టం సరిపోక అప్పులు చేస్తూ అప్పుల పాలై పోతున్నారు. అష్ట కష్టాలు పడుతున్న నిరుపేదలకు, భర్త లేని స్త్రీలకు, పనిచేయలేని స్థితిలో ఉన్న వికలాంగులకు ఇవ్వవలసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు డబ్బులు ఉన్నవారికి, డబ్బు సంపాదించ గలిగే స్తోమత ఉన్నవారికి ఇవ్వడం ఏమిటో తమకు అర్థం కావడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా తమపై దయ తలచి కనీసము తమకు ప్లాట్లు ఇవ్వాలని వేడుకుంటున్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి విద్యార్థుల

## తల్లిదండ్రులతో సమావేశం

### - ప్రిన్సిపల్ శబానాతరన్నమ్

**నేరడిగొండ సెప్టెంబర్ 26 సూర్య మెజీన్ న్యూస్:**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు కళాశాల ప్రిన్సిపాల్ శబానతరన్నమ్. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా మాదిరిగా అధికారి గణేష్ కుమార్ హాజరైనారు. ఈ సమావేశంలో జిల్లా మాధవిక అధికారి గణేష్





మాట్లాడుతూ ప్రభుత్వము కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవడానికి విద్యార్థిని విద్యార్థులు కళాశాలకు రోజు రావాలని తెలియజేశారు. అలాగే విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పోషకులు, విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకులు ఉన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు రామకృష్ణాపూర్ ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు నడిగోట తిరుపతి, గౌరవ అధ్యక్షులు మడి కంటి రాజయ్య, మహిళా అధ్యక్షులు జాలిగపు రాజేశ్వరి, కోశాధికారి కంచర్ల శ్రీనివాస్, ఏ జూన్ మాజీ అధ్యక్షులు. పైతర ఓదెలు, మాజీ కౌన్సిలర్ పోగుల మల్లయ్య, మాజీ వార్డ్ నెంబర్ ఆత్మకూరు మహేందర్, సభ్యులు. కనకయ్య, రాకేష్. జంగంపల్లి. ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



## వరద భాదితులకు నిత్యవసర వస్తువులు పంపిణి

**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్:**

లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా డిస్టిక్ 320జి జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండ రాములు ప్రత్యేక చొరవతో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద ముంపుకు గురైన 25 కుటుంబాలకు మంచిర్యాల పట్టణంలోని లయన్స్ భవన్ లో జరిగిన కార్యక్రమం లో ఒక్కొక్కరికి 6000




విలువచేసే నిత్యవసర వస్తువుల కిట్లను శుక్రవారం జిల్లా ఎల్ సి ఐ ఫ్ కో ఆర్డినేటర్,ప్రోగ్రాం ప్రిసైడింగ్ ఆఫీసర్ లయన్ డాక్టర్ ఉదారి చంద్ర మోహన్ గౌడ్ అధ్యక్షతన అందించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరై కోదండరాములు హాజరై లయన్స్ ఇంటర్నేషనల్ 320 జీ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రథమ ఉప గవర్నర్ లయన్ మోరభద్రేశం, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సింగిరెడ్డి వాసుదేవ రెడ్డి, జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ లయన్ గాలిపల్లి వెంకట్, జిల్లా గ్యాటు టీం మెంబర్ ఇనుగుర్తి రమేష్, పిఎస్టీ పోరం గొండి వెంకట రమణ, రీజియన్ చైర్మన్ లయన్ కొత్త సురేందర్, రాజేంద్రప్రసాద్, జోన్ చైర్ పర్సన్ భీమా మల్లేష్, వెంకటేశ్వర్లు, బాలాజీ, రమేష్, క్లబ్ ప్రెసిడెంట్ కారుమూరి చంద్రమౌళి, ఉదయ్ కిరణ్, సుగుణాకర్ రెడ్డి, పోటు సుధాకర్ రెడ్డి రామస్వామి, డేగ బాపు, రామ్ చందర్, పాల్గొన్నారు.

## ఖానాపూర్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయింపు

**ఖానాపూర్ రూరల్, సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ మున్సిపల్ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి 15 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు సిఎం రేవంత్ రెడ్డి ఇంఛార్జి మంత్రి ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం ఖానాపూర్ శుక్రవారం మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా అన్ని వార్డుల్లో నూతన సిసి రోడ్లు డ్రైనేజ్ ల నిర్మాణం, కుంటల సుందరికరణ మున్సిపాలిటీ కి ఒక జేసిబి, వీధి దీపాల మరమ్మత్తులకు లాంగ్ లాడర్ కొనుగోలు కొరకు 15 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం నుండి మంజూరూ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి



వర్యులు రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేయించడానికి అహర్నిశలు కృషి చేసిన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతతో తెలంగాణ తల్లి చౌక్ వద్ద పాలాభిషేకం చేసి టపాకాయలు కాలుస్తూ స్వీట్ల పంచి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దయనంద్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యంలు మాట్లాడుతూ ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ కంకణ బద్ధులై ఖానాపూర్ పట్టణ అభివృద్ధిని కాంక్షిస్తూ అన్ని వార్డుల్లో రోడ్ల డ్రైనేజీ ల సమస్యల పై చిత్తశుద్ధితో కృషి చేసి వార్డుకు సుమారు 70 నుంచి 80 లక్షల నిధులతో అభివృద్ధి జరిగేవిధంగా నిధులు తీసువచ్చారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీకి రుణ పడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోనికేని దయనంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, మార్కెట్ వైస్ చైర్మన్ అబ్దుల్ మజిద్, ఆత్మ చైర్మన్ తోట సత్యం, పార్టీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ చైర్మన్ అంకం రాజేందర్, మాజీ వైస్ చైర్మన్ కావాలి సంతోష్, మున్సిపల్ కౌన్సిలర్‌లు కిశోర్ నాయక్, కుర్మా శ్రీను, జన్నారపు శంకర్, పరిమి సురేష్, అమనుల్లా ఖాన్, నాయకులు కదర్ల గంగ నర్సయ్య, జహీర్ అహ్మద్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా, మడిగేలా గంగాధర్, జంగిలి శంకర్, మదిరే సత్యనారాయణ, కంటం రవి, శేషాద్రి, రాజేందర్ లక్మి నారాయణ నర్సయ్య హరి మైస శ్రీను నయీమ్ జూని ఖుర్షీద్, జియా రాము తదితరులు పాల్గొన్నారు.

### 28వ భారతీయ సంస్కృతి ఆధ్యాత్మికత

## మానవతా విలువల శిక్షణ శిబిరము

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీ సత్య సాయి సేవ సమితి రామకృష్ణాపూర్ ఆధ్వర్యంలో 28వ భారతీయ సంస్కృతి ఆధ్యాత్మికత మానవతా విలువల శిక్షణ శిబిరము స్థానిక రామకృష్ణాపురం సాయి ప్రశాంతి మందిరం నందు ఐదు రోజులు ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు, ఇందులో భాగంగా మొదటి రోజున పతాకావిష్కరణ జ్యోతి ప్రజ్వలనం శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి వెంకట్రావు చేతుల మీదుగా జరిగినది. ప్రతిరోజు రాష్ట్ర, జిల్లా సమన్వయకర్తలతో విద్యార్థిని విద్యార్థులకు మానవత విలువల గురించి బోధించారు చివరి రోజులో భాగంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామకృష్ణాపూర్ జి రాజశేఖర్, మంచిర్యాల జిల్లా సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా సమన్వయకర్తలు మంచిర్యాల్ రామకృష్ణాపూర్ సమితి సేవాదళ్ సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

## విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

**బేల, సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి




మండలంలోని పలు గ్రామాల నుండి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భగవండ్లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశామని ఈ సమావేశంలో పరీక్షలలో పిల్లలు సాధించిన ప్రగతిని కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమలను వివరించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య,మెరుగైన సౌకర్యాలు సమకూరుస్తున్నామని పేర్కొన్నారు. తల్లిదండ్రుల సూచనలు సలహాలు స్వీకరించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కళాశాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.

### నీట్ 2025 పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన సఫూర ఫాతిమాను

## సన్మానించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్, సూర్య మేజర్ న్యూస్:**

కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం సుల్తాన్ గూడాకు చెందిన విద్యార్థిని సఫూర ఫాతిమ నీట్ 2025 పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచారు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క శుక్రవారం వారి నివాసానికి వెళ్లి



విద్యార్థిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదివి దేశవ్యాప్తంగా ప్రతిభ కనబరుస్తుండటం గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో సఫూర ఫాతిమ మంచి వైద్యురాలిగా మారి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. యువతకు చదువులో నిబద్ధత, కష్టపడే తత్వం ఉంటే ఎటువంటి విజయాలనైనా సాధించవచ్చని అన్నారు. సఫూర ఫాతిమ కుటుంబ సభ్యులను అభినందించిన సుగుణక్క, విద్యార్థినికి తన తరుపున పూర్తి సహకారం అందిస్తాని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.. సుజిత్ ఖాన్,కనక ప్రతిభ, కౌసల్య, మహేశ్వరి.. తదితరులు పాల్గొన్నరు.

### ఇందిరా ఫెలోషిప్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న

## టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలం మోడీజరి గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఇందిరా ఫెలోషిప్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మను తీరొక్క పూలతో అలంకరించారు. బతుకమ్మ ఆడి పండుగను ఉత్సాహభరితంగా మార్చారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల



ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, పూలతో ఆడే ఈ పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. మహిళల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీరహిత రుణాలు, చేతి వృత్తి పనులు చేసే మహిళలకు ఆర్థిక సహాయం, గృహ నిర్మాణంలో ప్రాధాన్యం, విద్యావంతులైన బాలికలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు వంటి పథకాలు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు,మాజీ జడ్పీటిసి లక్ష్మన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ అహ్మద్, కెరమెరి మండల ప్రెసిడెంట్ ఆత్రం కుసుం రావు, సుజాయత్ ఇందిరా ఫెలోషిప్ సభ్యులు కోవా ఇంద్రబాయి, కనక ప్రతిభ, ఆత్రం మహేశ్వరి, కౌసల్య, ఏశోద తదితరులు పాల్గొన్నారు.